بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 24.02.2023 (Telugu)**

## వినమ్రులైన పలు బద్రీ అనుచరుల పవిత్ర జీవిత సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన వ్యతిరేక పరిస్థితుల దృష్ట్యా పాకిస్తాన్, బుర్కీనాఫాసూ, అల్‌జజాయిర్‌లోని అహ్మదీయుల కొరకు దుఆ, దానములు చేయాలని తాజా పిలుపు

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.02.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఇంతకుముందు ప్రస్తావించబడిన బద్రి అనుచరుని కొన్ని విషయములు మిగిలి యుండెను. వాటిని నేడు నేను ప్రస్తావిస్తున్నాను. నేను ప్రస్తావించదలచిన బద్రీ అనుచరుల చర్చ దీని తర్వాత సమాప్తమగును.

హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) గురించి ఇట్లు వ్రాయబడెను. వారి (రజి) తండ్రి పేరు రబీఅ బిన్ కాబ్ బిన్ మాలిక్ బిన్ రబీఅ యుండెను. వారు కొన్ని హదీసులను కూడ ఉల్లేఖించారు. అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ రబీఅ (రజి) తమ తల్లి హజ్రత్ ఉమ్మె అబ్దుల్లాహ్ లైలా బిన్తె అబూ హసమ (రజి) ఆధారముగా ఇట్లు ఉల్లేఖించారు. వారిట్లు తెలిపిరి. మేము ఎబీసీనియా వైపు వెల్తుంటిమి. అప్పుడు ఆమిర్ బిన్ రబీఅ ఏదో పని మీద ఎటో వెళ్లిరి. ఇంతలోనే ఇంకా అన్యారాధకులుగా వున్నటువంటి హజ్రత్ ఉమర్ (రజి) అక్కడికి చేరుకొనిరి. ఈ ప్రయాణము ఎటువంటిది ? అని వారు మమ్ములను ప్రశ్నించిరి. నేనిట్లంటిని. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ మాకు సుఖమును ప్రసాదించాలని మేము దేవుని భూమిలో ప్రయాణిస్తున్నాము. మీరు మమ్ములను చాలా బాధించారు, మాతో క్రూరముగా వ్యహరించారు. బదులుగా హజ్రత్ ఉమర్ (రజి) అల్లాహ్ మీకు రక్షణ కల్పించుగాక! అనిరి. ఆమె ఇట్లు తెలిపిరి. ఇంతకు ముందు చూడని ఒక దుఃఖమును నేను వారి మాటలలో చూచితిని. మేము వెళ్లిపోవడం వలన వారికి దుఃఖము కలిగెను. హజ్రత్ ఆమిర్ (రజి) తిరిగి వచ్చినప్పుడు ఇప్పుడిప్పుడే మీరు హజ్రత్ ఉమర్ (రజి)ను వారి దుఃఖమును చూశారా అని అడిగితిని. హజ్రత్ ఆమిర్ (రజి) ఇట్లడిగిరి. వారు ఇస్లాం స్వీకరించాలని నువ్వు ఆశిస్తున్నావా? అనంతరం వారిట్లనిరి. ఖత్తాబ్ గాడిద ఇస్లాం స్వీకరించవచ్చును కాని వారు ఇస్లాం స్వీకరించరు. హజ్రత్ ఉమర్ (రజి) ద్వారా ఇస్లాం వ్యతిరేకత, కఠినత్వమును చూచినందున ఆమిర్ (రజి) కు తీవ్ర నిరాశ కలిగెను. అందుకే వారిట్లు మాట్లాడిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారి తండ్రి హజ్రత్ ఆమిర్ రబీఅ (రజి) ఇట్లు తలెపిరి. మమ్ములను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని యుద్ధమునకు పంపినప్పుడు మా వద్ద కేవలం ఖర్జూరముల సంచి మాత్రమే సద్దిగా వుండేది. సైన్యాధ్యక్షులు మాకు ఒక పిడికిలి ఖర్జూరములను పంచి పెట్టేవారు. క్రమంగా అవి ముగుస్తున్నప్పుడు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఖర్జూరము

మాత్రమే లభించేది. ఒక్క ఖర్జూరము ఎలా సరిపోయేది? అని నేను తండ్రి గారిని అడిగితిని. వారిట్లనిరి. అలా అనకు. ఎందుకనగా ఆ ఒక్క ఖర్జూరము కూడ లేనప్పుడు మాకు దాని విలువ తెలిసేది.

హజ్రత్ ఉమర్ (రజి) తమ ఖిలాఫత్ కాలములో యూదులను ఖైబర్ ప్రాంతము నుండి పంపి వేసినప్పుడు వారు ఖురా లోయ భూములను పంచిన వారిలో హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) కూడ ఉండిరి. హజ్రత్ ఉమర్ (రజి) జాబియాలో పర్యటించినప్పుడు వారి వెంట హజ్రత్ ఆమిర్ (రజి) కూడ ఉండిరి. ఒక కథనము ప్రకారము హజ్రత్ ఉమర్ (రజి) పతాకము హజ్రత్ ఆమిర్ (రజి) వద్ద ఉండెను. హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) మరణము గురించి ఖచ్చితమైన సమాచారం లేదు. కాని అల్లామా ఇబ్నె అసాకిర్ దృష్టిలో హిజ్రి 32వ సంవత్సరములో మృతి చెందారు. ఇదే ఎక్కువ సరియైనదని తెలుస్తుంది. వారి (రజి) మృతి గురించి ఇట్లు కథనము గలదు. హజ్రత్ ఉస్మాన్ (రజి) అమరులైన తర్వాత వారు (రజి) ఇంట్లోనే ఉండేవారు. తుదకు వారి జనాజ ఇంటి నుండి బయలు దేరినది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ (రజి) తమ తండ్రి ఆధారంగా ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఒక వ్యక్తి బనూ ఫజారా తెగలోని ఒక స్త్రీని రెండు బూట్ల మెహెర్‌కు బదులుగా వివాహము చేసుకొనెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వివాహమును ధర్మబద్ధమని నిర్ణయించారు. వారు తమ తండ్రి ఆధారంగానే మరొక కథనమును ఇట్లు ఉల్లేఖించారు. ప్రమాణములో తమ ఒంటెపై కూర్చొని రాత్రి పూట నఫిల్ చదువుతుండగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూశారు. ఒంటె ఎటు వైపు వెళ్తుందో అటు వైపే వారి ముఖముండెను.

హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒక రోజు రాత్రి పూట నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణము చేస్తుంటిని. ఒక చోట దిగినప్పుడు ఒక వ్యక్తి కొన్ని రాళ్లను పేర్చి నమాజ్ కొరకు స్థలము ఏర్పాటు చేసుకొని నమాజ్ చదివెను. మా ముఖము ఖిబ్లా కాక మరో వైపు ఉండెనని ఉదయం మాకు తెలిసెను. ఈ విషయమును మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగినప్పుడు అల్లాహ్ తఆలా ఈ సూక్తిని అవతరింపజేసెను. وَلِلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ ۚ فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ وَجْهُ اللّٰهِ అనగా తూర్పు పడమరలు అల్లాహ్‌కు సంబంధించినవే. కనుక నీవు ఏ దిక్కు తిరిగినను నీకు అల్లాహ్ ముఖమే ప్రత్యక్షమగును. దీని భావమేమనగా తెలియక ఇలా జరిగినచో ఎలాంటి అభ్యంతరము లేదు. అనంతరం హుజూరె అన్వర్ ఇట్లు వివరించిరి. విషయమును తెలుపుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని చదివి వినిపించి వుండవచ్చును. అప్పుడే ఈ సూక్తి అవతరించినదని తప్పక భావించలేము.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారని హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) ఉల్లేఖించారు. నాపై ఒక్క సారి దురూద్ పంపిన వ్యక్తిపై అల్లాహ్ తఆలా పది సార్లు ఆశీస్సులు పంపిస్తాడు. కావున మీరు నాపై తక్కువ దురూద్ పంపుతారా లేక ఎక్కువ దురూద్ పంపుతారా ఇక మీ ఇష్టము. మరొక కథనములో ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించి రి. నా కొరకు ఆశీస్సుల దుఆ పంపి అదే స్థితిలో వున్నంత వరకు దేవదూతలు అతని కొరకు ఆశీస్సులను పంపుతారు. కనుక దాసుడు కోరినంత వరకు ఎక్కువ అశీస్సుల దుఆ చేయవచ్చును లేదా తక్కువ దుఆ చేయవచ్చును.

మరొక ప్రస్తావన హజ్రత్ హరామ్ బిన్ మిల్హాన్ (రజి) గారిది. అనుచరుల త్యాగ భావముల గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. చరిత్రను పఠించినచో మనకు తెలియునదేమనగా

అనుచరులు యుద్ధములకు వెళ్లేవారు, యుద్ధములో అమరులగుట వారికి పూర్తి సంతోషము, ఆనందముగా భావించేవారిగా కనిపిస్తారు. ఇటువంటి అనేక అనుచరుల సంఘటనలు చరిత్రలో మనకు లభిస్తాయి. వారు దైవ మార్గములోనే ప్రాణాలొదుటను పూర్తి ఆనందముగా భావించారు. ఉదా॥ మధ్య అరబ్‌లోని కొందరు హుఫ్ఫాజ్ (పవిత్ర ఖుర్‌ఆన్ కంఠస్తులు) ప్రచారము కొరకు పంపబడిరి. వారిలో హరామ్ బిన్ మిల్‌హాన్ (రజి) కూడ ఉండిరి. వీరు ఇస్లాం సందేశమును తీసుకొని ఆమిర్ తెగ నాయకుడు ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు వెళ్లిరి. ఇతర అనుచరులు వెనుక వుండిపోయిరి. ఆరంభములో ఆమిర్ బిన్ తుఫైల్ దాంబికముగా వారిని స్వాగతించిరి. కాని వారు సంతృప్తిగా కూర్చొని సందేశము అందిస్తున్నప్పుడు వారిలోని కొందరు దుష్టులు ఒక నీచునికి సైగ చేసిరి. సైగ పొందగానే అతడు హరామ్ బిన్ మిల్‌హాన్ (రజి) మీద బర్ఛీతో దాడి చేసెను. తద్వారా వారు పడిపోయిరి. పడగానే వారి నోటి నుండి నిస్సంకోచంగా ఇట్లు వెలువడెను. الله اكبر فُزْتُ وَرَبِّ الْكَعْبَة (అల్లాహు అక్బర్ ఫుజ్తు వరబ్బిల్ కాబ) అనగా కాబ దేవుని ప్రమాణముగా నేను సఫలమైనాను. తర్వాత ఆ దుష్టులు ఇతర అనుచరులను చుట్టుముట్టి, వారిపై దాడి చేసిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) స్వతంత్రత ప్రసాదించిన బానిస ఆమిర్ బిన్ ఫుహైరహ్ (రజి) గురించి ఈ సందర్భపు సంఘటన ఇట్లు ప్రస్తావించబడెను. వాస్తవానికి వారి హంతకుడైన వ్యక్తి తర్వాత ఇస్లాం స్వీకరించెను. తాను ఇస్లాం స్వీకరించుటకు ఇదే కారణమని తెలుపుతుండేవాడు. నేను ఆమిర్ బిన్ ఫుహైరహ్ (రజి) ను హతమార్చినప్పుడు వారు నిస్సంకోచంగా ఇట్లు పలికిరి. فزت والله (ఫుజ్తు వల్లాహ్) అనగా నేను దైవ ప్రమాణముగా నా లక్ష్యమునకు చేరుకున్నాను. మరణమును దుఃఖము కంటే ఎక్కువ ఆనందముగా అనుచరులు భావించేవారని ఈ సంఘటనల ద్వారా తెలుస్తుంది.

మరొక ప్రస్తావన హజ్రత్ సాద్ బిన్ ఖౌల (రజి) ది గలదు. ఆమిర్ బిన్ సాద్ (రజి) తమ తండ్రి సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) ఆధారంగా ఇట్లు ఉల్లేఖించారు. వారిట్లు తెలిపిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చివరి హజ్ సందర్భమున నన్ను పరామర్శించిరి. నాకు నా ఒక్కగానొక్క కూతురు తప్ప మరెవరు వారసులు లేకుండిరి. నేనిట్లు వేడుకొంటిని. నా బాధను మీరు చూస్తున్నారు. నా కుమార్తె తప్ప మరెవరు నాకు వారసులు లేరు. నేను వేడుకొనగా మూడవ భాగమును దానము చేయమని వారు సల్లం సూచించిరి. వారసులను బీదరికములో కాకుండా మంచి స్థితిలో వదిలి పోవుట ఉత్తమం. మీరు దైవ మార్గములో ఖర్చు చేసిన ప్రతి దాని ఫలితము మీకు లభించును. తుదకు ఒక్క బుక్క తన భార్యకు తినిపించినను దాని ప్రతిఫలము కూడ మీకు లభించును. హజ్రత్ సాద్ బిన్ ఖౌల (రజి) వలస తర్వాత మక్కాలో మృతి చెందారు.

మరొక ప్రస్తావన హజ్రత్ అబుల్ హైసమ్ బిన్ అల్ తయ్యిహాన్‌ది గలదు. నేను అందరి కంటే ముందు మీ బైఅత్ చేయబోతున్నాను. మేము మీ బైఅత్ ఎలా చేయాలో తెలుపగలరని వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వేడుకొనిరి. వారు సల్లం ఇట్లు సూచించిరి. ఇస్రాయీల్ సంతతి మూసా అలైహిస్సలాం బైఅత్ చేసిన విధంగానే మీరు నా బైఅత్ చేయండి. వారు (రజి) యుద్ధములో రెండు ఖడ్గములను తమ భుజానికి వ్రేలాడదీసుకొనేవారు. అందుకే వారిని జుస్సైఫైన్ అంటారు. వారు సఫ్ఫీన్ యుద్ధములో అమరులైనారు.

మరొక ప్రస్తావన హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) గారిది. ఇమామ్ రాజీ ఇట్లు వ్రాసిరి. ఎవరైతే ఉహద్ యుద్ధములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమీపములో వుండిరో వారిలో హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) కూడ వుండిరి.

మరొక ప్రస్తావన సహల్ బిన్ హునైఫ్ (రజి) అన్సారి గారిది. ఉహద్ యుద్ధములో దగ్గరగా వున్న వారిలో సహల్ బిన్ హునైఫ్ (రజి) ప్రస్తావన కూడ వస్తుంది. హ్జ్రత్ ఉమైర్ బిన్ సయీద్ (రజి) ఇట్లు ప్రస్తావించారు. హ్జ్రత్ అలీ (రజి) వారి జానాజ నమాజ్‌లో 5 సార్లు అల్లాహు అక్బర్ అన్నారు. ప్రజలు ఆశ్చర్యము వ్యక్తపరచగా వారిట్లనిరి. ఈ సహల్ బిన్ హునైఫ్ (రజి) బద్రీ అనుచరులు. బదర్ వారికి ఇతరులపై ఆధిక్యత గలదు. కావున వారి ప్రాధాన్యతను మీకు తెలుపాలని భావించితిని.

ఇలాగే హ్జ్రత్ జబ్బార్ బిన్ సఖర్ (రజి) ప్రస్తావన గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తై సంతతికి చెందిన ఫుల్స్ విగ్రహమును ధ్వంసం చేయుటకు 150 మంది అనుచరులతో హ్జ్రత్ అలీ (రజి) ని పంపిరి. వారు సల్లం హ్జ్రత్ అలీ (రజి) కు నల్ల రంగు పతాకముతో పాటు తెల్ల రంగు గల మరొక చిన్న జెండా ఇచ్చిరి. హ్జ్రత్ అలీ (రజి) ఉదయం పూట హాతిమ్ సంతతిపై దాడి చేసి, వారి విగ్రహము ఫుల్స్‌ను ధ్వంసం చేసిరి. ఈ యుద్ధములో పతాకము హ్జ్రత్ జబ్బార్ బిన్ సఖర్ (రజి) వద్ద వుండెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను ప్రస్తావించదలచిన అనుచరుల ప్రస్తావన ఇంతటితో ముగిసినది. ఇలాగే పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని చెప్పదలచితిని. అక్కడ వున్నటువంటి కఠిన పరిస్థితులు మారి సౌలభ్యములు లభించుగాక! న్యాయము చేయువారికి, చట్టములను జారీ చేయువారికి, అల్లాహ్, అతని ప్రవక్త పేరున హంసకు పాల్పడుతున్న వారికి అల్లాహ్ తఆలా సద్బుద్ధి ప్రసాదించుగాక! ఇంకా బుర్కినాఫాసూ కొరకు కూడ దుఆ చేయండి. అక్కడ కూడ ఇబ్బందులు గలవు. ఉగ్రవాదులు ఇప్పటికి అలాగే ప్రవర్తిస్తున్నారు. అక్కడ కూడ కొందరు ప్రభుత్వ అధికారులు లేదా న్యాయస్థానములు తప్పుగా దౌర్జన్యమును అహ్మదీయుల కొరకు కొనసాగిస్తున్నారు. అందరిని అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా రక్షించుగాక! దుఆలు, దానముల వైపు విశిష్టంగా దృష్టి సారించండి. వ్యతిరేకుల దుష్టత్వము నుండి అల్లాహ్ తఆలా ప్రతి ఒక్కరిని రక్షించుగాక!

ముగింపులో హుజూరె అన్వర్ 19 ఫిబ్రవరి తేదీన అహ్మదియ్యత్ శత్రువుల కాల్పులలో అమరులైన గౌ॥ ముహమ్మద్ రషీద్ షహీద్ వల్దు చౌధ్రీ బిషారత్ అహ్మద్ గారి, 6 ఫిబ్రవరి 2023వ తేదీన టర్కీలో వచ్చిన భూకంపములో మరణించిన తల్లి, కుమారుడు గౌ॥ అమానీ బసామ్ అజ్లాదీ గారు, చిరంజీవి సలాహ్ అబ్దుల్ ముయీన్ ఖతీబ్ గారితో పాటు గౌ॥ మఖ్సూద్ అహ్మద్ మునీబ్ మురబ్బి సిల్సిల గారి సద్గుణములను ప్రస్తావించి, వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించి, స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*